ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 1 మార్చి 2026 | ■ 10 పేజీలు




8

## కట్నం లేని పెళ్లి... ఆదివాసీల సరికొత్త ఒరవడి

■ కట్నం లేదు.. కానుకలే ఉన్నాయి ■ అడవి బిడ్డల ఆదర్శ వివాహాలు

■ పెళ్లి భారం కాకూడదు.. ఊరంతా అండగా నిలవాలి ■ ఉమ్మడి ఆదిలాబాద్‌లో కొత్త తీర్మానం



08

# భద్రత వట్టిదేనా
# సాగు ప్రశ్నార్థకం..!



■ ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి

■ గండ్లు పూడ్చరు.. కడగండ్లు తీర్చరు ■ ఏటేటా తగ్గిపోతున్న వట్టివాగు ఆయకట్టు ■ ఈ యాసంగిలో వరిపై ఆశలు వదులుకోవాల్సిందేనా..!

■ నీరున్నా ఉపయోగం సున్నా... సాగు నీటికి బ్రేక్ ■ ఎండుతున్న పంటలు ■ ఆరుతడి పంటలను మాత్రమే సూచిస్తున్న అధికారులు

**వట్టివాగు ప్రాజెక్టు భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతున్నది. యేటేటా ఓపెన్‌కాస్టు మట్టితో ప్రాజెక్టును నింపుతుండగా, మున్ముందు ఆయకట్టు సాగు కష్టమేనన్న ప్రశ్న తలెత్తుతున్నది. ఇక ప్రస్తుతం కాలువలకు మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో సాగు నీరందించలేమని, రైతులు ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని యంత్రాంగాం సూచిస్తున్నది.** జిల్లాలోని కుమ్రం భీం ప్రాజెక్టు తర్వాత చెప్పుకోదగ్గది వట్టివాగు ప్రాజెక్టు. దాదాపు 27 వేల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో దీనిని నిర్మించారు. 2.06 టీఎంసీల నీటి సామర్థ్యంతో దీనిని నిర్మించారు. 2001లో ఈ ప్రాజెక్టును పూర్తి చేసినప్పటి నుంచి ఏ యేడాది కూడా పూర్తిస్థాయిలో సాగు నీరందించలేకపోయింది. ప్రాజెక్టులో నీటి నిల్వలు ఉన్నప్పటికీ వాటిని పంటలకు వినియోగించలేని దుస్థితి నెలకొంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 2.00 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నపటికీ కనీసం యాసంగి పంటలకు కూడా నీరు అందించలేని పరిస్థితి ఉంది. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కలిసి ప్రాజెక్టులోని నీరు రైతులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. కాలువలకు మరమ్మతులు చేయకపోవడం.. పూడికతో నిండిపోవడం.. ఎక్కడికక్కడ ధ్వంసం కావడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. 27 వేల ఎకరాలకు నీరందించే లక్ష్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు ప్రస్తుతం 1500 ఎకరాలకు మాత్రమే సాగు నీరందిస్తున్నది. ఈ ఏడాది కాలువల మరమ్మతులకు నిధులు మంజూయ్యాయని చెబుతున్న అధికారులు, వేసవిలో కాలువల మరమ్మతులు చేయనున్న కారణంగా నీరివ్వడం సాధ్యం కాదని, కనుక రైతులు ఆరుతడి పంటలను మాత్రమే వేసుకోవాలని సూచిస్తున్నారు. దీంతో ప్రాజెక్టు కింద సాగవుతున్న ఆ మాత్రం సాగు కూడా ప్రశ్నార్థకంగా మారింది.



7

## నకిలీ నోట్ల చెలామణి ముఠా అరెస్టు

■ మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో అంతరాష్ట్ర నకిలీ నోట్ల దొంగల కలకలం..

■ రూ.5,98,500 లక్షల నకిలీ కరెన్సీ, 3కార్లు, 12ఫోన్లు స్వాధీనం ■ 12 మంది అరెస్టు

■ కాకినాడ నుంచి మంచిర్యాలకు సరఫరా ■ పెట్రోల్ బంక్‌లో దొరికిన నిందితుడు

■ ఓ రియల్ ఎస్టేల్ వ్యాపారి, ఆటో డ్రైవర్, బేకరీ యజమానులు ■ మరో ఇద్దరి పరారీ

**మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో నకిలీ కరెన్సీ చలామణీ చేస్తున్న ముఠాను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు.** 12మంది నిందితులతో పాటు మూడు కార్లు, 12 సెల్‌ఫోన్లు, రూ.5.98లక్షల నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించారు. లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌లో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

### విద్యార్థుల ఆరోగ్యం పట్ల
## శ్రద్ధ వహించాలి

విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, విద్యా బోధన తీరు, పరిసరాల పరిశుభ్రత, పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.





10

### గడువులోపు అభివృద్ధి
## పనులు పూర్తి చేయాలి

■ నాణ్యతలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ■ అధికారులు సమన్వయంతో పని చేయాలి

■ వచ్చే 'దిశ' సమావేశం నాటికి క్షేత్రస్థాయిలో మార్పు కనిపించాలి ■ ఆదిలాబాద్ ఎంపీ నగేష్

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని, నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఎంపీ నగేశ్ అధికారులను ఆదేశించారు.** శనివారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో ఆయన అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ విభాగాల పనితీరు, పథకాల అమలు తీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గ్రాంట్లు, నిధుల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను రాబోయే 45 రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. పనుల అమలులో నిర్లక్ష్యం వహించకూడదని, 'ఇన్ టైమ్'లో పనులు పూర్తిచేయాలన్నారు.



## విద్యార్థుల ఆరోగ్యం పట్ల
# ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి
- తాజా కూరగాయాలను ఉపయోగించాలి
- భోజనం తయారీలో శుభ్రత పాటించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, విద్యా బోధన తీరు, పరిసరాల పరిశుభ్రత, పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా ప్రభుత్వం మెనూ ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, విద్యారంగ అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు అందించే భోజనం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నిత్యావసర సరుకులను వినియోగించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షల సమీపిస్తున్నందున విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని, సులభంగా జీర్ణమయ్యే ఆహారం అందించాలని తెలిపారు. పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులు తయారుచేసిన మట్టి ఆకృతులను పరిశీలించారు. అనంతరం మండలంలోని దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎంపికైన లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఇంటి నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుంద ని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


# రాయితీపై డ్రోన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ

**మంచిర్యాల, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
క్రాంతిపై డ్రోన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాత్రికరణ ఆర్.కె.వి.వై. - ఎస్.ఎం.ఎ.ఎం. 2025- 26 సంవత్సరానికి గాను జిల్లాకు 10 వ్యవసాయ డ్రోన్లను కేటాయించడం జరిగిందని, ఇందులో 3 డ్రోన్లు మంచిర్యాల డివిజన్, 3 డ్రోన్లు చెన్నూర్ డివిజన్, 2 డ్రోన్లు బెల్లంపల్లి డివిజన్, 2 భీమిని డివిజన్ లకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ డ్రోన్లను 40 శాతం / 4 లక్షల రూపాయల రాయితీపై



అందించడం జరుగుతుందని, జిల్లాలోని ఎఫ్.పి.ఓ.లు/ స్వయం సహాయక సంఘాలు/ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గ్రూప్ కేటగిరీ కింద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఉద్యానవన, ఆయిల్ పామ్ యంత్ర పరికరాలకు వ్యక్తిగతంగా రైతులు దరఖాస్తు చేసుకునే విధంగా సంబంధిత ఎ.డి.ఎ.లు, వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రూప్ క్యాటగిరి క్రింద డ్రోన్లు కొరకు దరఖాస్తు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ తప్పనిసరి అని తెలిపారు.



## మహిళను కాపాడిన బాసర పోలీసులు

**ముథోల్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
నిజామాబాద్ మండలంలోని చిన్నాపూర్ తండాకు చెం దిన అరుణ దేవి శనివారం బాసరకు వచ్చింది. గోదా వరి నది మొదటి ఘాట్ వద్ద స్నానం చేస్తుండగా ఒక్క సారి నీటిలోకి జారి మునిగిపోతుండగా యాత్రికులు గమనించి కేకలు వేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. పరిస్థితి తీవ్రమవుతుండగా పోలీసులు గోదావరిలోకి దిగి మహిళకు తాడు విసిరి పట్టుకున్నారు. అనంతరం బయటకు తీసుకొచ్చారు. కు టుంబ సభ్యులకు అప్పగించారు. మహిళలను రక్షించిన పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## నిత్యజీవితంలో భాగమే సైన్స్
# భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**సారంగాపూర్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని వివేక నంద ఉన్నత పాఠశాల, చించోలి(బి) గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల,మైనార్టీ గురుకులు బాలుర,బాలికల పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు, ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు తమ ప్రాజెక్టుల వెనుక ఉన్న శాస్త్రీయ సూత్రాలను స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా డ్రాయింగ్ పోటీ, ఉపన్యాస పోటీ నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపా ధ్యాయులు మరియు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కార్యక్రమలో సర్పంచ్ సాయన్న, ప్రధానోపాధ్యాయులు మునిందర్ రాజు, విమల, మైనార్టీ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్ ఫిరోజ్, రహద్‌లు విద్యార్థులు ఉపాధ్యాలు పాల్గొన్నారు.




## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం అన్ని పాఠశాలల్లో నిర్వహించారు. మండల కేంద్రంలోని కురుక్షేత్ర పాఠశాలలో విద్యార్థులు పలు విధాల సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. సైన్స్ క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కురుక్షేత్ర పాఠశాల ప్రిన్సిపల్ సబ్బిడి నవీన్ కుమార్ మాట్లాడుతూ సైన్స్‌తోనే దేశం అభివృద్ధి జరుగుతుందని, కరోనా వంటి కష్ట కాలంలోనూ మన శాస్త్రవేత్తలు వ్యాక్సిన్ తయారు చేసి ఎన్నో దేశాల ప్రజలను కాపాడారని, విద్యా ర్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్‌ఫేర్లు



ఎంతగానో దోహద పడుతాయని, సాంకేతికతను అందిపు చ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోషకులు, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**కుభీర్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను మండల కేంద్రమైన కుభీర్ తో పాటు పార్డి(బి)లోని ఎల్‌బిఎం పాఠశాల డోడర్నా ఆశ్రమ గిరిజన పాఠశాలలో పల్సి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్తూర్బా గాంధీ విద్యాలయం లో శనివారం సైన్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలో ఆయా గ్రామంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో సివి రామన్ చిత్ర పటానికి పూజలు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు క్యూజ్ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు భౌమతులను ప్రధానం చేశారు. సైన్స్ డే సందర్భంగా పలు పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులకు విద్యార్థులు శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.



## ఎస్పీఎంలో ప్రమాదం
# కార్మికుడికి గాయాలు

**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లులో శనివారం ప్ర మాదం చోటుచేసుకుంది. సర్దార్ బస్తికి చెందిన నాగ రాజు అనే కార్మికుడు విధులు నిర్వహిస్తుండగా కంప్రె షర్ టెంపరేచర్‌ను తగ్గించే క్రమంలో ఫ్యాన్‌లో ఇరుక్కుపోయాడు. మెయింటేనెన్స్‌లో మరో కార్మికుడు గమనించి హుటాహుటిన పక్కకు లాగడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రికి తరలించారు.

## లారీ ఢీ కొని ఎంపీఓ మృతి

**మందమర్రి, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మందమర్రి మండల పంచాయతీ అధికారి ముల్కల సత్యనారాయణ మృతి చెందారు. తాను ద్విచక్ర వాహనం పై వెళ్తున్న క్రమంలో అతి వేగంతో వచ్చిన లారీ ఢీ కొట్టడంతో తీవ్రగాయాలు అయిన సత్యనారాయణను ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. సత్యనారాయణ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు.










# ఆదివాసీలు విద్యకు మొదటి ప్రాధాన్యతను కేటాయించాలి

**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**
**నాటు వైద్యాన్ని నమ్మకుండా, ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలి**
**పొన్నూరు, దాబా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం.**
**యువతకు మార్చి 10న జాబ్ మేళా**

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామ ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలు మెరుగుపరచాలని, వైద్య సదుపాయాలు మరింత చేరువ చేసే ఉద్దేశంతో శనివారం గాదిగూడ మండలం పొన్నూరు గ్రామం, ధాభా బి గ్రామం నందు ఆదివాసీలకు ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో 200 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం, ఆదిలాబాద్ నుండి ప్రముఖ ప్రైవేటు వైద్యుల సహాయంతో నిష్ణాతులైన డాక్టర్లచే నిర్వహించబడింది. మొదటగా ఆదివాసి డప్పు వాయిద్యాల నడుమ జిల్లా ఎస్పీ కి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ వైద్య శిబిరం నందు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలు విద్యకు మొదటి ప్రాధాన్యత కేటాయించాలని, నాటు వైద్యాన్ని నమ్మకుండా ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని సూచించారు. అభివృద్ధిని కోరుకునేవారు సంఘవిద్రోహశక్తులకు దూరంగా ఉండాలని అలాంటి వారి సమాచారం వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేయాలని తెలిపారు. గంజాయి నిర్మూలనకై జిల్లా పోలీసులు చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని, గంజాయి పండించడం, రవాణా చేయడం, సేవించడం, చట్టరీత్య నేరమని, గంజాయి అలవాటు పడిన వారికి డి అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్సను అందజేయడం జరుగుతుందని తెలిపారు. గంజాయి పండించడం వల్ల ప్రభుత్వ పథకాలు రాకుండా ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ఆదివాసి యువత కోసం ప్రత్యేకంగా మార్చి 10 న జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు పాల్గొని వరంగల్, హైదరాబాద్ లాంటి నగరాలలో ఉద్యోగాలకై వెళ్లవలసి ఉంటుందని, గ్రామాలను వదిలి ప్రభుత్వ ప్రైవేటు, ఉద్యోగాలను సాధించి గ్రామాల పేరును, కీర్తి ప్రతిష్టలను పెంచేలా కష్టపడి చదవాలని సూచించారు. అదేవిధంగా ఆదివాసీలు తమ సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ ఆదివాసి ప్రజలు చదువుపై ప్రాధాన్యత కేటాయించాలని, ప్రజలు ఎలాంటి వైద్య సేవలకైనా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలి అన్నారు. యువత ముఖ్యంగా మాదకద్రవ్యాల వ్యసనాల బారిన పడకుండా, గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి సారించి తమ కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. యువత మంచి విద్య తో ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించి గ్రామాల,ప్రజల అధివృద్ధికి సహాయ పడాలని తెలిపారు. ఆదివాసిలు అన్ని రకాలుగా అభివృద్ధి చెంది, ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. త్వరలో ఆదివాసి గ్రామాల్లో ఒక ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. "అరైవ్ అలైవ్ 2.0" లో భాగంగా రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ హెల్మెట్ ధరించాలి అని తెలిపారు. ఆదిలాబాద్ లోని ఐఎంఎ, ఐడిఎ వైద్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్, ఎస్సైలు పి ప్రణయ్ కుమార్, శ్రీ సాయి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్లు శరత్ రెడ్డి, సందీప్ రెడ్డి, చంద్రశేఖర్, వివేక్, విజయ రాహుల్, రాహుల్ పుష్కర్, సందీప్ రెడ్డి, సిద్ధార్థ్, ఆనంద్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు వైద్య బృంద సభ్యుడు శాంత రాజ్, గ్రామ సర్పంచ్ కోడప కన్ను, నాయకులు యోగేష్, పాల్గొన్నారు.

## పదిలో వంద శాతం
# ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

### మండల విద్యాధికారి విజయ్ కుమార్

**కుభీర్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుకునే పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి 100% ఫలితాలను సాధించి జిల్లాలో మొదటి స్థానం సాధించేలా కృషి చేయాలని మండల విద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ సుధీర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు ఆరోగ్య సమస్యలను విద్యాభ్యాసం చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మండల విద్యాధికారి విజయ్ మాట్లాడుతూ..పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధమై విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు అరగంట ముందే కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షలకు వెళ్లే ముందు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా.. ప్రశాంతంగా పరీక్షలకు వెళ్లాలన్నారు. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా విద్యార్థులు మనోనిబ్బరంతో పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆయన సూచించారు. పరీక్షల సమయంలో ఆందోళన చెందవద్దని ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను మళ్లీ ఒకసారి చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.




# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

### డీసీసీ మాజీ అధ్య క్షురాలు కొక్కిరాల సురేఖ



**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల నియోజక వర్గంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళు అందిస్తామని డీసీసీ మాజీ అధ్య క్షురాలు కొక్కిరాల సురేఖ-ప్రేమ్‌సాగర్ రావు అన్నారు. శ్రీరాంపూర్‌లోని 6వ డివిజన్‌కు చెందిన పోలుదాసరి కనకమ్మ(అంధురాలు)కు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు పూర్తికాగా, ఆ ఇంటిని మేయర్ ధర్ని మధుకర్‌తో కలిసి శని వారం ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, పేదల సొంతిం టి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను తప్పక నెరవేరుస్తామన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా కృషి చేస్తామన్నారు. అనంతరం లబ్ధిదారు కనకమ్మ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ సురేఖ -ప్రేంసాగర్ రావుకు ధన్యవాదాలు తెలిపి సత్కరించారు. కార్పొరేటర్లు రవీందర్, సుధాకర్, పత్తి ప్రకృతి వెంకటేష్, నస్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నూకల రమేష్, డివిజన్ ఇన్‌చార్జి మారు మల్లయ్య, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావి కిషన్ కుమార్, యూత్ అధ్యక్షుడు పవన్ కుమార్, మహిళా అధ్యక్షురాలు పద్మ, పాల్గొన్నారు.

# అర్హులైన ఉపాధి కూలీలకు పని కల్పించాలి




**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అర్హులైన కూలీలకు పని కల్పించాలని పంచాయతీ రాజ్ కమిషనర్ దివ్యదేవరాజన్ అన్నారు. హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్‌లు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఏపీఎంలతో శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషనర్ మాట్లాడారు. జాబ్ కార్డులు కలిగి ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నారు. ఆ దిశగా ఎంపీడీవోలు, ఈజీఎస్ ఏపీవోలు ప్రతి గ్రామంలో కూలీలతో మాట్లాడి పనికి వచ్చేలా సమావేశాలు నిర్వహించాలన్నారు. పని ప్రదేశాల వద్ద కూలీలకు తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. కూలీలకు పని కల్పించని వారిపై చర్యలు తీసుకుం టామన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభించలేదన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాబ్ కార్డులు కలిగిన ప్రతీ ఒక్కరికి పని కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా ప్రారంభం కాని గ్రామాల్లో వెంటనే కూలీలకు పనులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పని ప్రదేశాల్లో కూలీలకు తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులోఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. సమావేశంలో ఎంపీడీవోలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ వేతనాలు
# వెంటనే చెల్లించాలి

**ఉట్నూర్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఉట్నూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్ను కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశన్న మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయాల్లో కార్మికులపై సర్పంచ్‌లు, కార్యదర్శులు వేధింపులకు పాల్పడుతున్నారని, ఈ వేధింపులను వెంటనే ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గత మూడు నెలలుగా గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో వారు కుటుంబాలను పోషించుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులు ఇప్పటికే తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని, మల్టీపర్పస్ విధానం పేరుతో గ్రామాల్లో అన్ని పనులు వారిపైనే మోపుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల మొండిగా వ్యవహరిస్తోందని విమర్శిస్తూ, ప్రతి నెల ఒకటో తేదీ లోపే వేతనాలు చెల్లించేలా చూడాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగిస్తున్న ఘటనలు తమ దృష్టికి వచ్చాయని చెప్పారు. మల్టీవర్కర్లుగా అన్ని పనులు చేయాలని ఒత్తిడి తీసుకువస్తూ కార్మికులను వేధిస్తున్నారని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వేధింపులు ఆగకపోతే రానున్న రోజుల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అలాగే పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించడంతో పాటు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి "గ్రీన్ సిగ్నల్" విధానం ద్వారా కార్మికుల ఖాతాల్లో నేరుగా జీతాలు జమ చేయాలని డిమాండ్ చేశారు.

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
పదవ తరగతి పరీక్షలను పకడ్బందీ గా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. జిల్లాలో మొత్తం 10,928 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, ఇందుకోసం 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల విధులకు సంబంధించి 52 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 52 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 13 మంది సి-కస్టోడియన్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు శాఖ ద్వారా 144 సెక్షన్ అమలు చేస్తూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, అలాగే సమీపంలోని జిరాక్స్ సెంటర్లను పరీక్షా సమయంలో మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా పత్రాల రవాణాకు, ఫ్లయింగ్ స్క్వాడ్ల కోసం తగిన వాహనాలను సిద్ధం చేయాలని రవాణా శాఖా అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రతను దృష్ట్యా విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా అన్ని పరీక్షా కేంద్రాలలో తాగునీటి సౌకర్యం కల్పించాలని, ప్రతి కేంద్రంలో ఓఆర్ఎస్ (రా=రా) ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ట్రాన్స్ కో అధికారులకు సూచించారు. విద్యార్థులు తమకు కేటాయించిన కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా బస్సు వేళలను సర్దుబాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఆర్టీసీ, వైద్య, విద్యుత్, పోలీస్, రవాణా, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.. ఇద్దరికి తీవ్ర గాయాలు



**గుడిహత్నూర్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని జవహార్‌నగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఇచ్చోడ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న ఎర్టిగా కారును వెనుక నుంచి అతివేగంగా వచ్చిన లారీ ట్రైలర్ ఢీకొట్టింది. దీంతో ఎర్టిగా కారు జాతీయ రహదారి 44 పై నుంచి కింద ఉన్న సర్వీస్ రోడ్డుపైకి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నాజేరా బేగం మృతి చెందగా, ఆమె భర్త అబ్దుల్ ఖదీర్, కారు డ్రైవర్ మోహన్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. కారును ఢీకొట్టిన అనంతరం లారీ ట్రైలర్ అదుపుతప్పి జాతీయ రహదారి నుంచి సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న ఓ ఇంటి వద్దకు దూసుకెళ్లి నిలిచిపోవడంతో మరింత ప్రమాదం తప్పింది. ప్రమాద సమయంలో లారీ డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడని స్థానికులు తెలిపారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.



# ఘనంగా టైలర్స్ డే

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలో టైలర్స్ డే సందర్భంగా టైలర్ యజమానులు మరియు కార్మికులు ఐక్యంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టైలర్స్ సంఘం అధ్యక్షుడు గెల్లి రాజలింగు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం హనుమాన్ టెంపుల్ ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ, టైలర్లు సమాజానికి అవసరమైన సేవలను అందిస్తూ అనేక కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. యజమానులు - కార్మికులు పరస్పర సహకారం, ఐక్యత మరియు విశ్వాసంతో పనిచేస్తేనే వృత్తి అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అమెరికన్ పౌరుడు మరియు కుట్లు యంత్రాల ఆవిష్కర్త అయిన విలియమ్స్ ఇలియాస్ హోవ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న ప్రపంచవ్యాప్తంగా టైలర్స్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టైలర్ వృత్తి అభివృద్ధికి శ్రీకారం చుట్టిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ ఈ వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా మారిందన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. టైలర్ వృత్తి గౌరవాన్ని కాపాడుతూ సభ్యుల సంక్షేమం కోసం సంఘం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టైలర్ యాజమాన్యులు ముంబై టైలర్ రాములు, నాగయ్య, అజంతా టైలర్ సుధాకర్, కార్మిక సంఘం నాయకులు కీర్తి లక్ష్మణ్, రామగిరి శ్రీను, బద్రి శ్రీను, చెర్మాస్ టైలర్ దత్త శంకరయ్యా, టైలర్ వర్కర్స్ మహిళా నాయకులు జయ లక్ష్మి, లావణ్య, మాధురి గార్లు, సోనీ టైలర్ ఆమెన్, స్వప్న గార్లు తదితరులు పాల్గొన్నారు. సంఘ సభ్యులు, యజమానులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. టైలర్స్ సంఘం ఐక్యతతో ముందుకు సాగి, సభ్యుల హక్కులు మరియు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అధ్యక్షుడు గెల్లి రాజలింగు హామీ ఇచ్చారు.

# పరీక్ష కేంద్రాల తనిఖీ

**కుభీర్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
కుభీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఫ్లయింగ్ స్కాడ్ బృందం సభ్యులు బాబుసింగ్, సిర్గ రవీందర్,విజయ్ కుమార్ లు శనివారం ఆకస్మికంగా తనఖీ చేశారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలనిసీఎస్ విజయ్ భాస్కర్, డి ఓ నర్సయ్యలకు సూచించారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**రెబ్బెన, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
మండలంలోని గోలేటి సింగరేణి ప్రధాన రహదారి పై డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని రెబ్బెన సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజయ్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటకృష్ణలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన వాహన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలతో పాటు మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న పలువురికి జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పలు ప్రమాదాలకు గురి కావడంతో పాటు తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. 18 సంవత్సరాలు నిండని మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలకు గురవుతున్నారని, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ తనిఖీలు తిర్యాని ఎస్ఐ వెంకటేష్ హెడ్ కానిస్టేబుల్ రవి తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# సిద్దిపేటలో రోడ్డు ప్రమాదం.. భార్య భర్తల మృతి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
సిద్దిపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బెల్లంపల్లి 28వ వార్డుకు చెందిన సింగరేణి కార్మికుడు ఎండి రఫీ(48) మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం..హైదరాబాద్ లో చదువుకుంటున్న కుమారుడి పేరేంట్ మీటింగ్ కోసం రఫీ తన భార్యతో కలిసి వెళ్లాడు. రఫీ తిరిగి వస్తుండగా ట్రాలీ ఢీకొనడంతో రఫీతో పాటు అతని భార్య అక్కడికక్కడే మృతి చెందాడు. వీరికికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.



# ఆయుష్ సేవలు అంతంతే

## మరో వైపు మందుల కొరత - అధికారులు చొరవ తీసుకుంటేనే మెరుగైన వైద్యం

**జైనూర్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం**

ఆయుష్ ఆయుర్వేదం యోగా యునానీ (హెూమియో) విభాగంలోని వైద్య సేవలు జిల్లాలో అంతంత మాత్రంగానే అందుతున్నాయి. సంప్రదాయ వైద్యాన్ని బలోపేతం చేయాలనే భావనంతో కేంద్ర ప్రభుత్వం వీటిని ప్రారంభించినా క్షేత్ర స్థాయికి వచ్చే సరికి ఆశించిన ఫలితం దక్కడం లేదు. జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఎన్‌హెచ్ఎం పరిధిలో ఈ కేంద్రాలు కొనసాగుతున్నా వైద్యుల ఖాళీలు, మందుల కొరత వెక్కిరిస్తోంది. ఈ విభాగం సేవల కోసం బాధితులు ఆసక్తి చూపుతున్నా ప్రభుత్వ పరంగా వసతులు, సౌకర్యాలు కల్పించక పోవడంతో ప్రైవేటును ఆశ్రయించాల్సిన పరిస్థితి. జిల్లా వ్యాప్తంగా ఆయూష్ కేంద్రాలు పీహెచ్‌సీ (ప్రాథమిక సామాజిక ఆరోగ్య కేంద్రం), సీహెచ్‌సీ (సామాజిక ఆరోగ్య కేంద్రం)లల్లోనే కొనసాగుతున్నాయి. పక్కనున్న మంచిర్యాల పట్టణంలో హోమియో ఆయుష్ ఆయుర్వేదం క్లినిక్‌లు పదుల కొద్దీ ఉండడంతో జిల్లా వాసులు వెళ్ళాల్సి వస్తోంది.

**పీహెచ్‌సీలకు వచ్చే వారితోనే..**

ఆయుష్ కేంద్రాలు పీహెచ్‌సీలు. సీహెచ్‌సీలలో కొనసాగుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో వాటి మనుగ డ కోసం సిబ్బంది



మందుల కొరత లేదన్నట్లుగా చూపించేం దుకు ప్రయత్నిస్తున్నారు. ఈ సమస్యలను ఆధిగమించేందుకు పీహెచ్‌సీకి వచ్చే వారినే కొందరిని ఆయూష్ వైద్యం పొందుతున్నట్లు వివరాలు నమోదు చేస్తున్నట్లు సమాచారం. ఇలా జిల్లాలోని పలు కేంద్రాల్లో కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

**జిల్లాలో పరిస్థితి ఇలా..**

మొత్తం 20 కేంద్రాలు ఉన్నాయి. ఇందులో శాశ్వత కేంద్రాలు 10: ఆయుర్వేదం విభాగానికి చెందినవి: 6(బెజ్జూర్, బిబ్రా, చిర్రకుంట, వాంకిడి, గురుడుపేట, పంగిడి) హెూమియో విభాగం: 2. (సిర్పూర్(టి) ఉషే గాం), యూనానీ విభాగం 2, (కెరమెరి, కాగజ్‌నగర్) కేంద్రాల్లో ఉండాల్సిన సిబ్బంది: 30ప్రస్తుతం ఉన్న వారు: 20: ఖాళీలు: 10 (ఇందులో ప్రధానంగా మెడికల్ అఫీసర్లు నలుగురు, ఫార్మసిస్టులు ఆరుగురు) ఎన్‌అర్‌హెచ్ఎం(నేషనల్ రూరల్ హెల్త్ మిషన్) కింద కొనసాగుతున్నవి 10: ఆయుర్వేదం విభాగం 3. (ఆడ, గిన్నెధరి, లింగాపూర్), హెూమియో: 5(ఆసిఫాబాద్, ఈజ్‌గాం, పెంచికలపేట, రెబ్బెన, తిర్యాణి) యూనానీ: 2 (జైనూర్, కౌటాల) మొత్తం సిబ్బంది: 30 పని చేస్తోంది: 18, ఖాళీలు: 12 (ఇందులో మెడికల్ అఫీసర్లు ఇద్దరు, ఫార్మసిస్టులు ఆరుగురు, మిగితా ఇతర సిబ్బంది), జిల్లాలో మొత్తం 20 శాశ్వత కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 10: ఆయుర్వేదం విభాగానికి చెందినవి: 6(బెజ్జూర్, బిబ్రా, చిర్రకుంట, వాంకిడి, గురుడు పేట, పంగిడి) హెూమియో విభాగం: 2. (సిర్పూర్(టి) ఉషేగాం), యూనానీ విభాగం 2, కెరమెరి, కాగజ్‌నగర్)కేంద్రాల్లో ఉండాల్సిన సిబ్బంది: 30, ప్రస్తుతం ఉన్న వారు: 20 ఖాళీలు10 (ఇందులో ప్రధానంగా మెడికల్ అఫీసర్లు నలుగురు, ఫార్మాసిస్టులు ఆరుగురు), ఓర్‌అర్‌హెచ్ఎం(నేసనల్ రూరల్ హెల్త్ మిషన్) కింద కొనసాగుతున్నవి 10: ఆయుర్వేదం విభాగం 3. (ఆడ, గిన్నెధరి, లింగాపూర్), హెూమియో 5:( ఆసిఫాబాద్, ఈజ్‌గాం, పెంచికల్ పేట, రెబ్బెన, తిర్యాణి. యూనానీ 2: (జైనూర్, కౌటాల). మొత్తం సిబ్బంది 30: పని చేస్తోంది 18 ఖాళీలు 12(ఇందులో మెడికల్ అఫీసర్లు ఇద్దరు, ఫార్మసిస్టులు ఆరుగురు, మిగిత ఇతర సిబ్బంది) ఇప్పటికైనా అధికారులు స్పందించి ఖాళీలు భర్తీ చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరుతున్నారు.



# వీధి వ్యాపారులకు ఊరట

## వీధి వ్యాపారులకు తొలగనున్న ఇబ్బందులు

**నిర్మల్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం అమలు చేస్తున్న తైబజార్ రద్దు కావడంతో వీధి వ్యాపారులకు ఊరట కలిగింది. మున్సిపల్ తొలి పాలకవర్గ సమావేశంలోని నూతన ఛైర్‌పర్సన్ అప్పల కావ్య గణేష్ చక్రవర్తి అధ్యక్షతన కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తైబజార్ రద్దు చేస్తూ తీర్మానం చేశారు. పట్టణంలోని బస్టాండ్ గాంధీచౌక్, మంచిర్యాల చౌరస్తా, గాంధీ మార్కెట్ చౌరస్తా కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాల్లో రోడ్లపై పొట్టకూటికోసం విధి వ్యాపారాలు చేసుకునే వారికి తై బజార్ వసూలు చేసేవారు. ప్రతి రోజు రూ.30 చొప్పున రుసుము బస్సులు చేసి మున్సిపల్ ఆదాయ మార్గాలను పెంచుకుంది. విధి వ్యాపారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తైబజార్ రద్దు చేయడంతో పట్టణంలోని వీధి వ్యాపారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మెరిట్ స్కాలర్షిప్‌కు కడెం విద్యార్థుల ఎంపిక

**కడెం, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

కడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ టెస్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులు మహమ్మద్ అర్హాన్, జక్కుల అశ్విత్, పి.చేతన్ సాయిలు స్కాలర్షిప్ కు ఎంపికయ్యారు. ప్రతి నెల ఒక వెయ్యి రూపాయల ఉపకార వేతనంను నాలుగు సంవత్సరాల పాటు విద్యార్థులు పొందుతారని ఆయన తెలిపారు. విద్యార్థులు జాతీయస్థాయి ఉప కార వేతనానికి ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.





# ఘనంగా శ్రీ సిద్ధేశ్వర్ సంస్థాన్ ధ్యాన మందిర వార్షికోత్సవం

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

మండలంలోని గుండి గ్రామంలోని శ్రీ సిద్ధేశ్వర్ సంస్థాన్ ధ్యాన మందిరం 12వ వార్షిక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగ ప్రవచన కార్యక్రమంలో గుండి సర్పంచ్ జబరి రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ సద్గురు పూలాజీ బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు తన జీవితంలో అలవర్చుకోవాల్సిన మంచి అలవాట్లు, జీవన మార్గాల గురించి బాబా సమాజానికి విపులంగా సూచించారని తెలిపారు. మనిషి సుఖదుఃఖాలు, ఆయురారోగ్యాలతో జీవించేందుకు బాబా చూపిన ధ్యాన మార్గమే ఉత్తమ మార్గమని అన్నారు. మనందరం బాబా ఆశయ సాధనకు



కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, వామన్ రావు , కాశీనాథ్, వార్డు సభ్యులు రాజు, మోహన్, తిరుపతి, మాజీ ఏఎంసి డైరెక్టర్ దాన్పెల్లి శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఎఆర్ఎస్ఐ శ్రీనివాస్‌కు సన్మానం

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎ.ఆర్.ఎస్.ఐ. శ్రీనివాస్ పదవీ విరమణ సందర్భంగా శనివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి, పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీకి సంబంధించిన రూ.1,57,146 విలువైన చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ శాఖకు మంచి పేరు తీసుకువచ్చినందుకు శ్రీనివాస్ సేవలను ప్రశంసించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. శ్రీనివాస్ 1989లో కానిస్టేబుల్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, 2016లో హెడ్ కానిస్టేబుల్‌గా, 2021లో ఎ.ఆర్. ఎస్.ఐ.గా పదోన్నతి పొందారు. మూడు దశాబ్దాలకు పైగా వివిధ విభాగాల్లో సేవలందించి సహచరులకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్.ఐలు, పోలీస్ సంఘ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీక్లీ పెరేడ్‌తో నూతన ఉత్తేజం

**నిర్మల్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలో శనివారం రిజర్వుడ్ పోలీస్ వివిధ పోలీస్ దళాల వీక్లీ పెరేడ్ నిర్వహించడం ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుందని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. శనివారం పరేడ్ సందర్శించి పోలీసులకు విధి నిర్వహణ బాధ్యతపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు ఉపేందర్ రెడ్డి, సాయి కిరణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# విధుల పట్ల అంకితభావం అభినందనీయం

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా - అదనపు కలెక్టర్ శ్యామలాదేవి పదవీ విరమణ

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ సర్వీసులో సుదీర్ఘ కాలం పాటు నిబద్ధతతో పనిచేసి, ప్రజలకు సేవలందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక పెన్ గంగా భవన్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్యామలాదేవి పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన 'ఆత్మీయ సన్మాన' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శ్యామలాదేవి తన పదవీ కాలంలో రెవెన్యూ విభాగంలో ఎదురైన సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారని కొనియాడారు. ముఖ్యంగా భూ సంబంధిత సమస్యల పరిష్కారంలో ఆమె చూపిన చొరవ, తోటి ఉద్యోగులతో ఆమెకు ఉన్న సమన్వయం ఆదర్శనీయమని అన్నారు. పదవీ విరమణ అనేది కేవలం విధులకు మాత్రమేనని, సమాజ సేవలో ఆమె అనుభవం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు శ్యామలాదేవిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. పూలమాలలతో ఘనంగా గౌరవించారు. సన్మాన గ్రహీత శ్యామలాదేవి మాట్లాడుతూ, తన సుదీర్ఘ ప్రయాణంలో సహకరించిన ఉన్నతాధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. విధి నిర్వహణలో సంతృప్తినిచ్చిన సందర్భాలను గుర్తు చేసుకుంటూ ఆమె కొంత భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, కలెక్టరేట్ పరిపాలనాధికారి వర్ణ,



తహసీల్దార్లు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదాలలో ప్రాణ నష్టాన్నీ తగ్గించడం లక్ష్యం

**అరైవ్ అలైవ్ 2.0లో భాగంగా శిక్షణ**
**ప్రమాదం జరిగి గాయపడిన సందర్భంలో "చెక్, కాల్, కేర్" విధానాన్ని అమలు చేయాలి**
**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




**ఆదిలాబాద్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
అరవై అలైవ్‌లో భాగంగా జిల్లాలో జరుగు రోడ్డు ప్రమాదాలలో ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించేందుకు ఆదిలాబాద్ జిల్లా పోలీసు శాఖ సమగ్ర కార్యాచరణ చేపట్టినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ప్రమాదం జరిగిన మొదటి "గోల్డెన్ అవర్" అత్యంత కీలకమని, ఆ సమయంలో సరైన ప్రథమ చికిత్స అందితే అనేక ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ప్రమాదం జరిగినప్పుడు వెంటనే "చెక్-కాల్- కేర్" విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ముందుగా బాధితుడి శ్వాస, స్పందన, గాయాల తీవ్రతను చెక్ చేయాలి. వెంటనే డయల్ 100 లేదా అత్యవసర సేవలకు కాల్ చేయాలి. ఆపై అంబులెన్స్ వచ్చే వరకు సీపీఆర్, రక్తస్రావం నియంత్రణ, బాధితుడిని సురక్షిత స్థితిలో ఉంచడం వంటి చర్యల ద్వారా కేర్ చేయాలని వివరించారు. ప్రమాదాలు జరిగిన సందర్భంలో వెంటనే స్పందించి పోలీసు వ్యవస్థ ద్వారా నిర్వహించబడుతున్న డయల్ 100, బ్లూ కోల్ట్, పెట్రో కార్, హైవే మొబైల్, స్పెషల్ పార్టీ సిబ్బందికి సీపీఆర్ (ఝుతీఎఱశీ ాబశ్రీఎశీఋతీఎ =వంబంఎఙ్ఙఱశీఅ) పై ప్రాక్టికల్ శిక్షణ అందించనున్నారు. అదనంగా "బేసిక్ ట్రామా లైఫ్ సపోర్ట్" అంశంపై రెండు రోజుల సమగ్ర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలో ప్రమాదం సంభవించిన వ్యక్తిని, గాయపడిన వారిని జాగ్రత్తగా తరలించడం, రక్తస్రావాన్ని ఆపే విధానాలు శ్వాస తీసుకోలేని పరిస్థితుల్లో తక్షణ చర్యలు మెడ, వెన్నెముక గాయాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన శిక్షణను అందించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని న్యూఢిల్లీకి చెందిన నిష్ణాతులైన "సేవ్ లైఫ్ ఫౌండేషన్" నిపుణులు నిర్వహిస్తున్నారు. ప్రాక్టికల్ డెమోస్, మానికిన్ల సహాయంతో సీపీఆర్ అభ్యాసం, అత్యవసర పరిస్థితుల్లో మానసిక ధైర్యం కల్పించే పద్ధతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల విశ్లేషణ ఆధారంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ రోడ్డు ఇంజనీరింగ్ సమస్యలు పరిష్కరించడం, పటిష్టమైన పహారా, స్పీడ్ చెకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, ఆటో డ్రైవర్లు, లారీ యూనియన్లు, యువజన సంఘాలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి "అరైవ్ అలైవ్ 2.0"లో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలో ప్రమాదాల వల్ల సంభవించే మరణాలను కనీసం 20 శాతం వరకు తగ్గించడమే లక్ష్యంగా పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రజలు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం వద్ద వాహనం నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు శాఖ చేపడుతున్న ఈ కార్యక్రమాలకు ప్రజల సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవ్ లైఫ్ ఫౌండేషన్ అధికారులు కిషన్ సింగ్, నూర్ కేతర్బాల్, ఏఆర్ డీఎస్పీ కమతం ఇంద్రవర్ధన్, సిఐ లు బి సునీల్ కుమార్, కె ఫణిదర్, ప్రేమ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులకు ప్రేరణ-అవగాహన సదస్సు



**సారంగాపూర్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
మండలంలోని చించోలి(బి), ధని, ఆలూరు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థుల కోసం కాంప్లెక్స్ పరిధిలో ప్రత్యేకంగా ప్రేరణ అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మోటివేషనల్ స్పీకర్ మునీందర్ రాజు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్, విద్యార్థులకు లక్ష్యసాధన, సమయ నిర్వహణ, పరీక్షా సిద్ధత, మానసిక ధైర్యం వంటి అంశాలపై స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. "పట్టుదల, ప్రణాళిక, ప్రతిరోజు పునశ్చరణే విజయానికి మార్గం" అని ఆయన పేర్కొన్నారు. అనంతరం సబ్జెక్ట్ నిపుణులు ఉషాకిరణ్, శంకర్, రవిరాజు,మజీద్, మహేశ్వర్, వెంకట్రావు, సునీత, సంతోషీ మాత, వారి వారి సబ్జెక్టులకు సంబంధించిన ముఖ్యమైన అంశాలు, బిట్ పేపర్ విధానం, రివిజన్ టెక్నిక్స్, ఎక్కువ మార్కులు సాధించడానికి అవసరమైన సూచనలు వివరంగా తెలియజేశారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తేజపరిచే విధంగా సలహాలు అందించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు



**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణ భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి మార్చ్ ఒకటి నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఈ మేరకు శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ - 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ సంబరాలు

**నిర్మల్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
ఢిల్లీ లిక్కర్ మద్యం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ కేజ్రీ వాల్‌కు కోర్టు క్లీన్ సీట్ ఇవ్వడంతో శనివారం జిల్లా కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో కేజ్రీవాల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నిస్వార్థ నిజాయితీ పాలన చేసిన ఆమ్ ఆద్మీ పార్టీపై ఉద్దేశపూర్వకంగానే లిక్కర్ కుంభకోణం కేసులు పెట్టిన ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్తారని పిలుపునిచ్చారు.



## ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిన వార్డు కౌన్సిలర్

**చెన్నూర్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 9వ వార్డులోని బ్రాహ్మణ వార్డులో గల రాధమ్మ ఇంటి నుండి పులి ప్రభాకర్ రావు ఇంటి వరకు గల అధ్వాన్నంగా రోడ్డు పరిస్థితి చూసి తను గెలిచిన వెంటనే సిమెంట్ రోడ్డు పనులు చేయిస్తానని వాగ్దానం చేసిన సుద్ధపల్లి సునీత సుశీల్ ఇచ్చిన మాట నిలబెట్టుకుని వార్డ్ ప్రజల చేత మన్ననలు పొందారు. తాను కౌన్సిలర్ గా గెలిచిన వెంటనే రోడ్డు పనులను ప్రారంభించి వార్డ్ ప్రజలకు సమస్యలు లేకుండా చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుద్ధ పెల్లి సునీత సుశీలు మాట్లాడుతూ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో తొమ్మిదవ వార్డులో గల



సమస్యలన్నీ పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి మంత్రికి వివరించి ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా చేస్తానని, వార్డులో మరికొన్ని సీసీ రోడ్డుతో పాటు డ్రైనేజీ పనులు కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేన్న సూర్యనారాయణ, చేన్న వెంకటేష్, పెద్దింటి శ్రీనివాస్.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# హోటల్‌పై అధికారుల మెరుపు దాడి

**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్‌లోని పెట్రోల్ పంప్ ఏరియా లోని న్యూ స్వాగత్ రెస్టారెంట్‌పై శుక్రవారం రాత్రి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రాజ్ కుమార్, శ్రీనివాస్ ఆకస్మిక దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న ఆరు రాయితీ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. గతంలోనూ ఇదే హోటల్ లో గృహ వినియోగ సిలిండర్ల వాడకంపై కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. సదరు యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.








# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**తిర్యాణి, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

జిల్లా వ్యాప్తంగా శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. తిర్యాణి మండలంలోని జడ్పీ పాఠశాలలో అస్పరేషన్ బ్లాక్‌లో భాగంగా శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు ప్రయోగాలను ప్రదర్శించారు. జిల్లా సైన్స్ అధికారి మధుకర్, ఏబీపీ ఫెలో డాక్టర్ బాలరాజులు ముఖ్య అతిథిగా హాజరై ప్రయోగాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా సైన్స్ అధికారి మధుకర్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ ప్రయోగాలపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో అంజయ్య, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్ మండలంలో...**

తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు, ఉపన్యాస పోటీసులు, సైన్స్ ప్రదర్శణలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుజాత, వైస్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

**బెజ్జూరు మండల కేంద్రంలో...**

జ్యోతిబాపూలే విద్యాలయంలో శనివారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ఆకట్టుకుంది. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ రకాలతో కూడిన వస్తువులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసే అవకాశం ఉంటుందని అన్నారు. సైన్స్ అనేది విద్యార్థుల్లో నిత్య జీవితంలో ఒక భాగమని భవిష్యత్‌లో విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు ఉపయోగపడుతుందన్నారు. ప్రదర్శనలో విద్యార్థులు ప్రతిభ కనబర్చిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓం ప్రకాష్, వసంత్, శ్రీనివాస్, మౌనిక, సునీత తదితరులు పాల్గొన్నారు.

**పెంచికలపేట మండల కేంద్రంలో...**

పీఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా న్విహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థుల చేత విజ్ఞాన ప్రదర్శన చేపట్టారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధాయుడు విజయనిర్మల, ఉపాధ్యాయులు యాదగిరి, భారతి, భాగ్యశ్రీ, ఉజ్వల, ఆత్మారాం, గంగాభవాని, సమ్మయ్య, సంతోష్, లక్ష్మి, నాగరాణి, విజయ, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

**వాంకిడి మండలంలో...**

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదం పెంపొందించాలని ఎస్సై మహేందర్ అన్నారు. శనివారం స్థానిక గ్రీన్ వుడ్ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన శాస్త్ర సాంకేతిక రంగాలలో జరిగిన అభివృద్ధి ప్రతిభింబించే ప్రదర్శనలను తిలకించారు. పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, సాంకేతిక అభివృద్ధి వంటి అంశాలపై పోస్టర్లు, చార్ట్‌లు తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చక్రపాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**సిర్పూర్(యు) మండల కేంద్రంలో...**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆత్రం దత్తు, సీనియర్ ఉపాధ్యాయుడు భూమన్న, శ్రీనివాస్, భీంరావు, ఉర్వేత మోహన్‌రావు, కవిత, స్వప్నతదితరులు పాల్గొన్నారు.

**జైనూర్ మండలంలో...**

స్థానిక బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను జైనూర్ మార్కెట్ కమిటి చైర్మన్ విశ్వనాథ్ రావ్, మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్ తదితరులు పరిశీలించారు. కార్యక్రమంలో నాయకుడు మేస్రాం అంబాజీరావ్, పార్వతీబాయి పాల్గొన్నారు.

## శిశువు మృతిపై విచారణ

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శుక్రవారం ఓ శిశువు మృతి చెందగా.. ఈ ఘటనపై కలెక్టర్ స్పందించారు. విచారణ చేపట్టాలని డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్‌ను ఆదేశించారు. అదనపు డీఎంహెచ్‌వో సాధన ఆస్పత్రిని తనిఖీ చేశారు. నివేదికలో గర్భిణికి ఉమ్మ నీరు తక్కువగా ఉండటం, రక్తపోటు సమస్య కారణంగా ప్రీ టర్మ్ డెలివరీ జరిగిందని పేర్కొ న్నారు. శిశువు సెప్సిస్ ఏర్పడి మరణం సంభ వించినట్లు వెల్లడించారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరిన బాలింతలు, శిశువులకు నాణ్యమైన వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చట్టప రంగా చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ హెచ్చరించారు.

## ‘కుమ్మెర బాధితులకు న్యాయం చేయాలి’

**నిర్మల్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాత రలో జరిగిన దాడి ఘటనకు సంబంధించి రెడ్ల చేతిలో బలైన బాధితులకు న్యాయం చేయాలని భీమ్ ఆర్మీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు నిగు లకు లింగన్న, దాసరి శివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లాకేంద్రంలోని ఆర్డీవో కార్యా లయం ఎదుట ధర్నా చేసి ఆర్డీవో రత్నకల్యాణికి వినతిపత్రం అందజేశారు. బాధిత కుటుంబానికి రూ. కోటి, ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వా లని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ జిల్లా కమిటీ, దివ్యాంగుల సమితి, బేడ బుడగ జంగం సంఘాలు మద్దతు ప్రకటించాయి. జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరు కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు సముందర పెల్లి సాయినాథ్, కోశాధికారి పల్లికొండ పూర్ణచందర్, అసెంబ్లీ అధ్యక్షులు తోట రాజశేఖర్, పట్టణ కార్యద ర్శి కొల్లూరి నవీన్ కుమార్, వికలాంగుల రాష్ట్ర అధ్య క్షుడు సట్టి సాయన్న, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ మహారాజ్, జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న, ప్రధాన కార్యదర్శి రాజుల దేవి శ్రీనివాస్, అడ్వైజర్ అడ్వకేట్ గంగాధర్ అడిగ లక్ష్మణ్, మాదిగల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు విష్ణు పాల్గొన్నారు.

## జిల్లాలో పలువురికి కారుణ్య నియామకాల ద్వారా పోస్టుల భర్తీ



**నిర్మల్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో కారుణ్య నియామకల ద్వారా పోస్టులు భర్తీ చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న 29 కారుణ్య నియామకాల సంబంధించి 20 నియామకాలను పూర్తి చేసినట్లు వివరించారు. 20 పోస్టులలో.. 13 జూనియర్ అసిస్టెంట్ 6 ఆఫీస్ సబార్డినేట్, 1 కామాటి పోస్టును భర్తీ చేశామని అన్నారు. వీరిని వివిధ శాఖలకు కేటాయించినట్లు పేర్కొన్నారు. మిగతా 9 పోస్టులు రోస్టర్ అంశాలతో ముడిపడి ఉన్నందున ఆ పోస్టులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. కారుణ్య నియామకాలు అన్ని నియమ నిబంధనలు పాటిస్తూ, కౌన్సిలింగ్ నిర్వహించి, పారదర్శకంగా పూర్తి చేశామని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా తెలిపారు.

## లక్షెట్టిపేటలో నకిలీ కరెన్సీ చలామణి

- 12మంది నిందితుల అరెస్టు..
- రూ.5.98లక్షల నకిలీ కరెన్సీ, 3 కార్లు స్వాధీనం



**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

లక్షెట్టిపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో నకిలీ కరెన్సీ చలామణీ చేస్తున్న ముఠాను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. 12మంది నిందితులతో పాటు మూడు కార్లు, 12 సెల్‌ఫోన్లు, రూ. 5. 98లక్షల నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించారు. లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌లో శనివారం రాత్రి ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ కేసు వివరాలు వెల్లడించారు. ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. లక్షెట్టిపేటలోని ఇండియన్ పెట్రోల్ బంక్‌లో ఫిబ్రవరి 25వ తేదీన ఇద్దరు వ్యక్తులు కారులో వచ్చి రూ. 1500 డీజిల్‌ను పోయించుకుని మూడు ఐదు వందల రూపాయల నోట్లు ఒకే నంబర్‌వి ఇచ్చి వెళ్లిపోయారు. కాసేపటికి నోట్ల నంబర్లు గమనించిన బంకు వాళ్లు సీసీ కెమరాల ఆధారంగా కారును గుర్తించి లక్షె ట్టిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన పట్టణ సీఐ రమణమూర్తి సిబ్బందితో కలిసి కారును గుర్తించి అను మానితులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో ఇటిక్యాలకు చెందిన కాను గంటి క్రాంతి, గడికొప్పుల రవీందర్, శ్రీరాంపూర్‌కు చెందిన తాండ్ర ప్రకాష్, వెంకట్రావుపేటకు చెందిన కోన మధుకర్, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన సుంక సుధాకర్, సుల్తానాబాద్‌కు చెందిన కమాని అనీల్ అనే ఆరు గురు నిందితులు మూఠాగా ఏర్పడి కాకినాడకు చెందిన రాము, రవి అనే ఇద్దరిని ఆశ్రయించి వాళ్ల దగ్గర నుంచిసుమారు రూ,6 లక్షల నకిలీ 500 రూపాయల నోట్లను తీసుకువచ్చి ఈ ప్రాంతంలో చలామణి చేస్తున్నట్లు తేలింది. సీఐ లోతుగా విచారణ చేపట్టగా రంగపేట గ్రామానికి చెందిన బం డారి సత్యనారాయణ, లక్షెట్టిపేటకు చెందిన రామునాయక్, జెండవెంక టా పూర్ గ్రామానికి చెందిన కందిమల్ల తిరుపతి, పెరుకపల్లికి చెందిన గోల్ల కుమారస్వామి, లక్షెట్టిపేటకు చెందిన నగునూరి రాము, సిద్దిపేట మండలం తిమ్మయ్యపల్లికి చెందిన దేవనబోయిన సంపత్‌కుమార్ అనే మరో ఆరుగు రు నిందితులకు నకిలీ కరెన్సీ ఇచ్చినట్లు తెలిసింది. నిందితులు అందరూ వి విధ వ్యాపారాలు చేసి నష్టపోవడంతో ఎలాగైనా డబ్బు సంపాదించాలన్న ఆశతో అందరూ దొంగనోట్ల వ్యాపారం చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తే లింది. ప్రస్తుతం 12మంది నిందితులను కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు తెలిపారు. కాకినాడకు చెందిన ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని ఏసీపీ చెప్పారు.



## శ్మశాన వాటికలో అక్రమ తవ్వకాలు

**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ మండలం కోయవాగు పరిధిలో అక్రమ మైనింగ్ జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లేండుగురే శ్యామ్‌రావ్ ఆరోపించారు. కాగజ్నగర్ మండలంలోని కోయవాగు గ్రామంలో గత రెం డు సంవత్సరాలుగా అక్రమ మైనింగ్ జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. గ్రామానికి చెంది న ఓ వ్యక్తి రాజకీయ నాయకుల అండదండలతో, ఎలాంటి మైనింగ్ లీజ్ లేదా గ్రామ పంచాయతీ అనుమతి లేకుండానే జేసీబీ యంత్రాల సహాయంతో హిం దూ శ్మశాన వాటికలో అక్రమంగా మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్నాడన్నారు. సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమిలో వేల మెట్రి క్ టన్నుల మట్టిని తవ్వి, ప్రైవేట్ వెంచర్లు మరియు వ్యక్తులకు విక్రయించి కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించుకున్నాడని తెలిపారు. మైనింగ్ నిర్వహిస్తున్న వారి పై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు

**ముథోల్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

ఆష్ట గ్రామానికి రూ. రూ. 3కోట్ల 47 లక్షలతో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే రామారావు పటేల్ తెలిపారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సబ్‌స్టేషన్ మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు.

**పాన్ షాపులు తనిఖీ...**

ప్రభుత్వ పాఠశాలల వద్ద 100 మీటర్ల దూరం వరకు పాన్ షాపుల్లో సిగరెట్లు, గుట్కాలు అమ్మవద్దని ఎస్సై బిట్లా పెర్సీస్ తెలిపారు. శనివారం ముథోల్‌లో వైన్‌షాపులను తనిఖీచేశారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు.



■ ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి

■ గండ్లు పూడ్చరు.. కడగండ్లు తీర్చరు ■ ఏటేటా తగ్గిపోతున్న వట్టివాగు ఆయకట్టు ■ ఈ యాసంగిలో వరిపై ఆశలు వదులుకోవాల్సిందేనా..!

■ నీరున్నా ఉపయోగం సున్నా... సాగు నీటికి బ్రేక్ ■ ఎండుతున్న పంటలు ■ ఆరుతడి పంటలను మాత్రమే సూచిస్తున్న అధికారులు

వట్టివాగు ప్రాజెక్టు భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతున్నది. యేటేటా ఓపెన్‌కాస్టు మట్టితో ప్రాజెక్టును నింపుతుండగా, ముున్ముందు ఆయకట్టు సాగు కష్టమేనన్న ప్రశ్న తలెత్తుతున్నది. ఇక ప్రస్తుతం కాలువలకు మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో సాగు నీరందించలేమని, రైతులు ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని యంత్రంగాం సూచిస్తున్నది. జిల్లాలోని కుమ్రం భీం ప్రాజెక్టు తర్వాత చెప్పుకోదగ్గది వట్టివాగు ప్రాజెక్టు. దాదాపు 27 వేల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో దీనిని నిర్మించారు. 2.06 టీఎంసీల నీటి సామర్థ్యంతో దీనిని నిర్మించారు. 2001లో ఈ ప్రాజెక్టును పూర్తి చేసినప్పటి నుంచి ఏ యేడాది కూడా పూర్తిస్థాయిలో సాగు నీరందించలేకపోయింది. ప్రాజెక్టులో నీటి నిల్వలు ఉన్నప్పటికీ వాటిని పంటలకు వినియోగించలేని దుస్థితి నెలకొంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 2.00 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నపటికీ కనీసం యాసంగి పంటలకు కూడా నీరు అందించలేని పరిస్థితి ఉంది. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కలిసి ప్రాజెక్టులోని నీరు రైతులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. కాలువలకు మరమ్మతులు చేయకపోవడం.. పూడికతో నిండిపోవడం.. ఎక్కడికక్కడ ధ్వంసం కావడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. 27 వేల ఎకరాలకు నీరందించే లక్ష్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు ప్రస్తుతం 1500 ఎకరాలకు మాత్రమే సాగు నీరందిస్తున్నది. ఈ ఏడాది కాలువల మరమ్మతులకు నిధులు మంజూయ్యాయని చెబుతున్న అధికారులు, వేసవిలో కాలువల మరమ్మతులు చేయనున్న కారణంగా నీరివ్వడం సాధ్యం కాదని, కనుక రైతులు ఆరుతడి పంటలను మాత్రమే వేసుకోవాలని సూచిస్తున్నారు. దీంతో ప్రాజెక్టు కింద సాగవుతున్న ఆ మాత్రం సాగు కూడా ప్రశ్నార్థకంగా మారింది.

# భద్రత వట్టిదేనా సాగు ప్రశ్నార్థకం..!



వట్టివాగు ప్రాజెక్టు భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతున్నది. యేటేటా ఓపెన్‌కాస్టు మట్టితో ప్రాజెక్టును నింపుతుండగా, ముున్ముందు ఆయకట్టు సాగు కష్టమేనన్న ప్రశ్న తలెత్తుతున్నది. ప్రస్తుతం కాలువలకు మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో సాగు నీరందించలేమని, రైతులు ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని యంత్రంగాం సూచిస్తున్నది.

**నీరున్నా ఉపయోగం సున్నా...**

జిల్లాలోని కుమ్రం భీం ప్రాజెక్టు తర్వాత చెప్పుకోదగ్గది వట్టివాగు ప్రాజెక్టు. దాదాపు 27 వేల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో దీనిని నిర్మించారు. 2.06 టీఎంసీల నీటి సామర్థ్యంతో దీనిని నిర్మించారు. 2001లో ఈ ప్రాజెక్టును పూర్తి చేసినప్పటి నుంచి ఏ యేడాది కూడా పూర్తిస్థాయిలో సాగు నీరందించలేకపోయింది. ప్రాజెక్టులో నీటి నిల్వలు ఉన్నప్పటికీ వాటిని పంటలకు వినియోగించలేని దుస్థితి నెలకొంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 2.00 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నపటికీ కనీసం యాసంగి పంటలకు కూడా నీరు అందించలేని పరిస్థితి ఉంది. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కలిసి ప్రాజెక్టులోని నీరు రైతులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. కాలువలకు మరమ్మతులు చేయకపోవడం.. పూడికతో నిండిపోవడం.. ఎక్కడికక్కడ ధ్వంసం కావడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. 27 వేల ఎకరాలకు నీరందించే లక్ష్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు ప్రస్తుతం 1500 ఎకరాలకు మాత్రమే సాగు నీరందిస్తున్నది. ఈ ఏడాది కాలువల మరమ్మతులకు నిధులు మంజూయ్యాయని చెబుతున్న అధికారులు, వేసవిలో కాలువల మరమ్మతులు చేయనున్న కారణంగా నీరివ్వడం సాధ్యం కాదని, కనుక రైతులు ఆరుతడి పంటలను మాత్రమే వేసుకోవాలని సూచిస్తున్నారు. దీంతో ప్రాజెక్టు కింద సాగవుతున్న ఆ మాత్రం సాగు కూడా ప్రశ్నార్థకంగా మారింది.

**సాగు నీటికి బ్రేక్..**

వట్టివాగు ప్రాజెక్టు ఆయకట్టుపై రైతులు ఆశలు వదులుకోవాల్సి వస్తోంది. కాలువల మరమ్మతుల కారణంగా యాసంగిలో వరిసాగుకు పూర్తిస్థాయిలో నీరు అందించలేమని అధికారులు ప్రకటించారు. ప్రాజెక్టు కింద ఆరుతడి పంటలు మాత్రమే సాగుచేసుకోవాలని సూచిస్తున్నారు. 27 వేల ఎకరాలకు సాగునీరందించాల్సిన ఈ ప్రాజెక్టు ఆయకట్టును అనేక ఏళ్లుగా పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం సుమారు 2 వేల లోపు ఎకరాలకు సాగునీరందుతోంది. ఓపెన్ కాస్టు పూడికమట్టితో ఓ వైపు నీటి సామర్థ్యం తగ్గిపోయింది. మరోవైపు కాలువలకు మరమ్మతులు చేయకపోవడంతో పంటలకు సాగునీరందించే పరిస్థితి లేకుండా పోతున్నది. ఆసిఫాబాద్, రెబ్బెన మండలాల్లోని పంటలకు సాగు నీరందించే ఈ ప్రాజెక్టు.. కేవలం రెబ్బెన మండలంలోని కొద్దిపాటి పంటలు మాత్రమే నీరందిస్తున్నది. ఈ ఏడాది కాలువల మరమ్మతులకు రూ. 60 లక్షలు మంజూరయ్యాయని, ఆ కారణంగా పంటలకు నీరు ఇవ్వలేమని, రైతులు ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**వరి సాగు వద్దు..**

వట్టివాగు ప్రాజెక్టు ద్వారా వారబంధీ విధానంలో అధికారులు సాగునీటిని విడుదల చేస్తున్నారు. డిసెంబర్ ఒకటి నుంచి విడుతల వారీగా ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తున్న అధికారులు మార్చి 31 వరకు ఇదే పద్ధతిలో నీటిని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఏప్రిల్, మే నెలల్లో కాలువల్లో పూడికతీత, ఇతర మరమ్మతుల పనులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. వట్టివాగు కింద రైతులు వరి పంటను సాగు చేయవద్దని సూచిస్తున్నారు. దీంతో రైతులు వరి సాగును వదిలేసి ఆరుతడి పంటలు వయాలని భావిస్తున్నారు. వరి సాగుచేస్తే మార్చినాటికి పంట పూర్తికాకపోవతే నష్టాలను చూడాల్సి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 30 ఏళ్ల క్రితం నిర్మించిన వట్టివాగు ప్రాజెక్టు పాలకులను పట్టించుకోకపోవడంతో పూర్తిగా ధ్వంసమయ్యాయి. చాలా చోట్ల కాలువలు కూలిపోవడం, పూడిక, గడ్డి మొక్కలతో కాలువలు ఆనవాళ్లు కోల్పోయాయి. దీంతో ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసినా పంటలకు వరకు నీరు చేరే పరిస్థితి లేదు.

**వరి సాగు వద్దు...**

వట్టివాగు ప్రాజెక్టు గల రెండు ప్రధాన కాలువలతోపాటు 18 చిన్న కాలువలు ఉన్నాయి. కుడికాలువ 21 కిలోమీటర్లు, ఎడమ కాలువ ఏడు కిలోమీటర్ల ఉన్నాయి. ప్రధాన కాలువలతో పాటు చిన్నకాలవల్లో సైతం పూడిక పేరుకుపోయింది. కాలువల మరమ్మతులకు టెండర్లు పూర్తికావడంతో ఈ వేసవిలో మరమ్మతులు చేసేందుకు నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు చర్యలు చేపడుతున్నారు. దీనిలో భాగంగా ఆయకట్టుకు నీరు విడుదల చేసేందుకు వారబంధీ పద్ధతిని అమలు చేస్తున్నారు. వారానికోసారి మాత్రమే నీటిని విడుదల చేస్తున్నారు. వరి పంట సాగు చేయరాదని చెబుతున్నారు. ఆరుతడి పంటలైన మొక్కజొన్న, గోదుమ, వేరుశనగా, శనగా ఇతర చిరుధాన్యాలను మాత్రమే సాగుచేయాలని సూచిస్తున్నారు. ఓపెన్‌కాస్ట్ మట్టికారణంగా కూడుకుపోతున్న వట్టివాగు ద్వారా రాబోయే రోజుల్లో పంటలు సాగుచేయటం కష్టమేన్న అనుమానాలను రైతులు వ్యక్తం చేస్తున్నారు.

## వరకట్నం లేని పెళ్లి.. ఆదివాసీల సరికొత్త ఒరవడి

■ కట్నం లేదు.. కానుకలే ఉన్నాయి ■ అడవి బిడ్డల ఆదర్శ వివాహాలు

■ పెళ్లి భారం కాకూడదు.. ఊరంతా అండగా నిలవాలి

■ ఉమ్మడి ఆదిలాబాద్‌లో కొత్త తీర్మానం

ఉట్నూర్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)

అడవినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న అడవి బిడ్డల ఆచార వ్యవహారాలు అందరికంటే భిన్నంగా ఉంటాయి. నియమనిష్టలతో నిర్వహించే వారి సంస్కృతి సాంప్రదాయ పూజలకు తోడుగా మరో కొత్త ఆచారానికి ఆదివాసీలు తెర లేపారు. ఇక నుంచి అడవి బిడ్డల పెళ్లిళ్లలో వరకట్నం అనే పదం వినబడకుండా వరకట్న నిషేధానికై తీర్మానాలు చేశారు. వరకట్నాలు లేకుండా పెళ్లి జరిపించాలనే గొప్ప ఆలోచనతో ఆదివాసి గిరిజనలు ముందుకు వస్తున్నారు. ఇప్పటివరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సుమారు 70 పెళ్లిళ్ల కట్నాలు లేకుండా చేశారు. పెళ్లి కూతురు, పెళ్లి కుమారునికి ఇంటింటి నుంచి పోగు చేసిన నగదును అందజేస్తువస్తున్నారు. ఇటీవల జరిగిన పెళ్లికి హాజరైన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఈ వరకట్న నిషేధంపై ఆదివాసీలు అనుసరిస్తున్న విధానం తెలుసుకుని వారిని అభినందించారు. 124 రాయి సెంటర్‌ల పరిధిలోని దాదాపు 2016 ఆదివాసి గూడాలలో వరకట్న నిషేధంపై తీర్మానాలు చేస్తున్నారు. పెళ్లి సమయంలో ఆడపిల్ల తల్లిదండ్రులు కూతురు వివాహం కోసం అప్పులు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతున్నందున గిరిజన గూడల పెద్దలు, పటేళ్లు వరకట్న నిషేధం, కానుకలు చెల్లించకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారు. గ్రామ పటేల్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ప్రత్యేకంగా సమావేశమై పెండ్లి కూతురుకు, కుమారుడికి ఇంటింటి నుండి కొంతమేర డబ్బులు పోగుచేసి, కానుకలుగా అందజేస్తున్నారు. ఆడ కూతురు పెళ్లికి రూ.300, యువకుడి పెళ్లికి రూ.200 చొప్పున జమచేసి అందజేస్తున్నారు. ప్రతి ఇంటికి కానుక రూపంలో జమ చేస్తున్న నగదు పెండ్లి ఖర్చులకు సరిపోతున్నాయని వివిధ గ్రామాల పటేళ్లు చెపుతున్నారు. గ్రామస్తులకు, బంధువులకు భోజనం ఖర్చులను వధూవరుల కుటుంబాలు భరించుకోవడంతో ఆదివాసి గిరిజన పెళ్లిలు కుటుంబాలకు భారం కాకుండా ఆనందంగా జరుగుతున్నాయి. ఆదివాసి గిరిజనుల పెళ్లి సమయంలో ఆర్థికంగా నష్టపోకూడదని ప్రతి గూడెంలో వరకట్న నిషేధాన్ని అమలు చేస్తున్నాం. వధువు పెళ్లికి ప్రతి ఇంటి నుంచి కొంత నగదు జమ చేసి అందజేస్తున్నం. వరుడికి సైతం ప్రతి ఇంటి నుండి కానుకలో రూపంలో సామగ్రికి బదులు నగదు అందజేస్తున్నం. దీంతో రెండు కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుంది.

**తొడసం అమృత్ రావ్, జిల్లా మేడి (జిల్లా రాయి సెంటర్ల అధ్యక్షుడు)**





## పవర్‌ఫుల్ పాత్రలో మోహన్ బాబు..



ఘట్టమనేని జయకృష్ణ హీరోగా అజయ్ భూపతి తెరకెక్కిస్తోన్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం' ఈ సినిమాలో సీనియర్ నటుడు మోహన్‌బాబు నటించనున్నట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో ఆయన వెంకటప్పయ్య నాయుడుగా కనిపించనున్నట్లు తెలిపింది. ఇది సినిమాకు కీలకమైన పాత్రగా తెలుస్తోంది. ప్రేమకథా చిత్రంగా రానున్న ఈ సినిమాలో జయకృష్ణకు జోడీగా రషా థడానీ నటిస్తున్నారు. వాస్తవికతకు పెద్దపీట వేస్తూ భావోద్వేగాలతో మనసుల్ని హత్తుకునే ప్రేమకథలా దీన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు తెలిపారు. ఇక నాని హీరోగా రానున్న 'ది ప్యారడైజ్'లో మోహన్‌బాబు విలన్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. ఇందులో ఆయన 'శికంజ మాలిక్' అనే విలన్ పాత్రలో నటిస్తున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో భారీ స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీతో పాటు.. మొత్తం 8 భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది.

## ఉస్తాద్ సింగ్..



'ఉస్తాద్ భగత్ సింగ్'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్. ఆయన టైటిల్ పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలు. ఈ సినిమా మార్చి 26న థియేటర్లలోకి వస్తున్న నేపథ్యంలో ప్రచార పర్వాన్ని వేగవంతం చేస్తోంది చిత్ర బృందం. దీనిలో భాగంగా త్వరలో 40సెకన్ల నిడివితో ఓ పవర్‌ప్యాక్డ్ గ్లింప్స్‌ను విడుదల చేయనున్నారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌తో ఆ విషయాన్ని ప్రకటించారు. ఈ చిత్ర స్థాయి, తీవ్రత, మాస్ అంశాల్ని ఈ ప్రచార చిత్రంతో ప్రేక్షకులకు చూపించనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో పవన్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో అలరించనున్నారు. ఈ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

## బాలీవుడ్‌పై మీనాక్షి కన్ను

తెలుగులో అగ్రకథానాయకులతోపాటు యువ హీరోల సరసన నటిస్తూ వరుస విజయాలతో జోరుమీదుంది హీరోయిన్ మీనాక్షి చౌదరి. ముగ్గుల పండక్కి 'అనగనగా ఒక రాజు' సినిమాలో చారులతగా కనిపించి.. ఈ ఏడాదిని మంచి విజయంతో ఆరంభించిందీ భామ. తాజాగా ఆమె బాలీవుడ్ అగ్రహీరో అక్షయ్ కుమార్‌తో జంట కట్టనుందట. ప్రియదర్శన్ దర్శకత్వంలో 2006లో విడుదలైన కామెడీ థ్రిల్లర్ 'భాగమ్ భాగ్' సినిమా సీక్వెల్‌లో ఆమె కనిపించనుందని బాలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది."ప్రియదర్శన్ ప్రస్తుతం అక్షయ్‌కి సంబంధించిన మూడు చిత్రాలను తెరకెక్కించే పనిలో బిజీగా ఉన్నారు. ఇప్పుడాయన రూపొందిచాలనుకున్న 'భాగమ్ భాగ్' సీక్వెల్ బాధ్యతల్ని రాజ్ శాండిల్యకు అప్పగించారు. అక్షయ్ హీరోగా రూపొందుతున్న ఈ సీక్వెల్‌లో మీనాక్షి చౌదరి, 'ధురంధర్' సినిమాలో ప్రత్యేక గీతంలో అలరించిన ఆయేషా ఖాన్‌ను కథానాయికలుగా నటించనున్నార"ని హిందీ చిత్రవర్గాల సమాచారం. మీనాక్షి ప్రస్తుతం హీరో నాగచైతన్య నటిస్తున్న 'వృషకర్మ' సినిమాతో బిజీగా ఉంది.




# గడువులోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- నాణ్యతలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు
- వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి
- వచ్చే 'దిశ' సమావేశం నాటికి క్షేత్రస్థాయిలో మార్పు కనిపించాలి
- అధికారులకు ఎంపీ నగేష్ దిశానిర్దేశం

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని, నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి. నగేశ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ విభాగాల పనితీరు, పథకాల అమలు తీరుపై ఎంపీ సుదీర్ఘంగా సమీక్ష జరిపారు. సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ, ప్రభుత్వ గ్రాంట్లు, నిధుల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను రాబోయే 45 రోజుల్లోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల అమలులో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని, 'ఇన్ టైమ్'లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనలో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు.

**రైతు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యం...**

వ్యవసాయ రంగంపై సమీక్షిస్తూ, సాగు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన అమలుపై ఆరా తీశారు. ప్రతి రైతుకూ సాయిల్ హెల్త్ కార్డులు అందేలా జిల్లా వ్యవసాయ అధికారి చర్యలు తీసుకోవాలన్నారు. పశువ్యాధి నియంత్రణ, ఉద్యానవన శాఖ ద్వారా అందుతున్న ప్రోత్సాహకాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూనే, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలన్నారు.

**విద్య, వైద్యంపై ప్రత్యేక నిఘా...**

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేయాలని, మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత పాటించి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఎంపీ సూచించారు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మారుమూల ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. యువతకు పీఎం కౌశల్ వికాస్ యోజన ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వాలని, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.

**మౌలిక వసతులు – రవాణా సౌకర్యాలు...**

ఉపాధి హామీ పథకం కింద గరిష్టంగా పనిదినాలు కల్పించాలని, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీఆర్డీఓను ఆదేశించారు. పీఎంజీఎస్‌వై కింద చేపట్టిన గ్రామీణ రోడ్డు పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మున్సిపల్ పరిధిలో మిషన్ అమృత్ కింద తాగునీరు, మురుగునీటి పారుదల పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. వీటితో పాటు జిల్లాలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ల ఏర్పాటు, డిజిటల్ ఇండియా భూ రికార్డుల ఆధునికీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.

**సంక్షేమ పథకాలు గిరిజన అభివృద్ధి...**


మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలని, అర్హులైన వారందరికీ పెన్షన్లు అందేలా చూడాలని అధికారులను కోరారు. గిరిజన ప్రాంతాల్లో పీఎం జన్మన్, పీఎం అజయ్ ప్రోగ్రామ్‌ల అమలును ప్రత్యేకంగా సమీక్షించారు. పీఎం ఆవాస్ యోజన ఇళ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు.

రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, జాతీయ రహదారుల నిర్మాణం, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని ఆయా శాఖల అధికారులను ఎంపీ ఆదేశించారు. సివిల్ సప్లై ద్వారా రేషన్ పంపిణీ సక్రమంగా జరగాలని, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ పథకాలలో పారదర్శకత ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఎంపీ సూచించిన విధంగా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ అభివృద్ధి లక్ష్యాలను చేరుకుంటామని వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిఆర్‌డిఓ రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరసనల మధ్య మున్సిపల్ సర్వసభ్య సమావేశం

**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం శనివారం సర్వసభ్య సమావేశం మందిరంలో మున్సిపల్ చైర్ పర్సన్ షాహీన్ సుల్తాన అధ్యక్షతన నిర్వహించారు. అధికారులు ఏజెండా చదివి విన్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కౌన్సిలర్లు పలువురు మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితకు చైర్‌పర్సన్ పక్కన సీటు కేటాయించాలని బీఆర్ఎస్ కౌన్సిలర్లు అధికారులతో వాదనకు దిగారు. ఎంతకు



స్పందించక పోవటంతో నేలపైన్నే కూర్చొని నిరసన తెలిపారు. పదినిమిషాల్లోనే సమావేశం ముగించారు. అనంతరం బీఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ ప్రాంగణానికి వచ్చి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎంపికైన డాక్టర్ అనితకు సమావేశ మందిరంలోని చైర్‌పర్సన్‌కు పక్కనే సీటు ఇవ్వక పోవడం దారుణమన్నారు. ఇది అమానించినట్టేనని చెప్పారు. గత రెండు పాలక వర్గాల్లో కూడా మున్సిపల్ చైర్‌పర్సన్ పక్కనే సీటు ఏర్పాటు చేసినట్టు ఫొటోలను సైతం చూపించారు. అధికార పార్టీ ఉందని ఇలాంటి తప్పిదాలు చేస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తీవ్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. న్యాయం చేయాలన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ పక్కనే సీటు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాగా మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి వెళ్లేందుకు పాత్రికేయులు ప్రయత్నించగా అనుమతి లేదని అధికారులు తేల్చి చెప్పారు. సర్వసభ్య సమావేశం అయ్యేంత వరకు బయటనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కౌన్సిలర్లు పలువురు మాట్లాడుతూ పత్రిక స్వేచ్ఛను హరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. మున్సిపల్‌లో జరిగే అక్రమాలు బయటపడకుండా ఉండేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్‌గా శ్రీనివాస్ రావు బాధ్యతల స్వీకరణ

**మంచిర్యాల, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల రాజస్వ మండల అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస రావు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగు చ్ఛం అందజేశారు. జిల్లా అదనపు కలెక్టర్‌గా పని చేసిన పి.చంద్రయ్య పదోన్నతి పై జిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీ సరికొత్త రికార్డు

**ముథోల్, ఫిబ్రవరి 28 (ప్రభాత సమాచారం)**

బాసర ట్రిపుల్ ఐటీ అరుదైన ఘనతను సాధించింది. విద్యార్థుల చదువు కోసం ప్రత్యేక శ్రద్ధ నిర్వహిస్తున్న నైట్ స్టడీ అవర్స్ ప్రోగ్రాం మూడు రికార్డులను సాధించినట్టు వైస్ చాన్సలర్ తెలిపారు. పీయూసీ 1, పీయూసీ 2 తరగతులకు చెందిన 3,238 మంది విద్యార్థులు ఒకే సమయంలో క్రమ శిక్షణతో కూడిన స్టడీ చేయడం రికార్డుకు సాధ్యమైంది. ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్, వరల్డ్ వైస్ బుక్ రికార్డ్, నేషనల్ బుక్ రికార్డులో చోటు దక్కింది. 8 నుంచి 10 గంటల వరకు స్టడీ అవర్స్‌ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

